దరఖాస్తు చేసుకోవాలి

పరకాల, డిసెంబర్ 21: రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో 5వ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించనున్న అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల (ఆత్మకూరు)పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణకుమారి తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా రూ.100 చెల్లించి జనవరి 8లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష 2024 ఫిబ్రవరి 11న నిర్వహిస్తామని తెలిపారు. అలాగే, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభ (సీవోఈ) కళాశాలల్లో ఇంటర్‌లో ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

'లోక్ అదాలత్'ను వినియోగించుకోవాలి

కాజీపేట: తనిఖీల్లో పట్టుబడి కేసుల పాలైన వాహనదారులు లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని కాజీపేట ట్రాఫిక్ సీఐ సుజాత సూచించారు. హనుమకొండ జిల్లా సెకండ్ క్లాస్ కోర్టులో ఈ నెల 26 నుంచి 30 వరకు లోక్ అదాలత్ ఉంటుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మైనర్ డ్రైవింగ్‌లో పట్టుబడిన వారు కోర్టుకు హాజరైతే కేసులను క్లోజ్ చేస్తారన్నారు. మీసేవ సెంటర్‌లో లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న రసీదు, మైనర్ డ్రైవింగ్ కేసుకు సంబంధించిన వారు బర్త్ సర్టిఫికెట్ లేదా ఎస్ఎస్‌సీ మెమోతో లోక్ అదాలత్‌కు హాజరు కావాలని సూచించారు.

జిల్లాస్థాయి సృజన టెక్‌ఫెస్ట్ పోటీలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 21 : వరంగల్‌లోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కాలేజీలో టెక్‌ఫెస్ట్ పోటీలను గురువారం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు మెకానికల్, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇక్కడ గెలుపొందిన విద్యార్థులు చేర్యాల, పరకాలలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Warangal-1 బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి సయ్యద్ ఇబ్రహీం అహ్మద్, తండ్రి: సయ్యద్ సర్దార్ అహ్మద్ గారికి** ఋణము ఇయ్యటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు, చార్జీలు, క్రయములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద మాపేన చిరునామా వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

The Newly Constructed A.C. Sheet's Roof House Property together with Open Place, admeasuring to an extent of 221.60 Square Yards, or equivalent to 185.27 Square Meters, including Plinth area 471.00 Square Feet's, in Survey No.106, of Urus Revenue Village, situated at Kashikunta, Warangal City, Mandal & District., within the Limits of Warangal Municipal Corporation, Revenue and Registration District Warangal and.it is within the territorial jurisdiction of the Joint Sub-Registrar-11, Warangal (Fort) arid Bounded by. EAST : Syed Marouf Shah Darga, WEST : H.No.18-3-59/1 of Md. Yakub Pasha, NORTH : 16'-0" Wide Road, SOUTH : House of D. Radha House Number Not Assigned & H.No.18-3-51/2 of A Sathish.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★ఉ: 6 గం.ల నుండి మ: 12 గం.ల వరకు బైక్ ద్వారా గ్రామాల్లో తిరిగి శ్రీ విజయలక్ష్మి వెజ్ & నాన్ వెజ్ పచ్చళ్ళు అమ్మటం ద్వారా నెలకు 30 వేలు ఆపైన ఆదాయం వస్తుంది. బైక్ తప్పనిసరి. సంప్ర: 8143909459.
NTW-322883

WANTED

★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పిల్లల సేవకు ఇంటి/వంటమని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

CHANGE OF NAME

I, VYDEHI W/o DOMA ADI REDDY, R/o. H.No. 1-9-1285/A/11, Vidyuthnagar, Road No. 5, Hunter Road, near Vishnupriya garden, Hanmakonda, shall henceforth be known as **RAI VYDEHI, W/o. DOMA ADI REDDY.**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618
9182777213 WARANAGAL
9182777556
9182777557
9182777558 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

యువత అన్ని రంగాల్లో రాణించాలి

- ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్‌ఖాన్
- జేఎన్ఎస్‌లో యువజనోత్సవాలు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 21 : యువత అన్ని రంగాల్లో రాణించాలని ఒలింపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్ అన్నారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజనోత్సవాలు జేఎన్ఎస్‌లో ప్రారంభమయ్యాయి. జిల్లా యువజన క్రీడాధికారి గుగులోత్ అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. యువత తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలను పాటిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత మండల పరశురాములు మాట్లాడుతూ.. నూతన యువజన పాలసీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యువజన అవార్డు గ్రహీత గంగోజుల నరేశ్, సిబ్బంది నయీం, సృజన్‌కాంత్, ఏవీ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొడిమ్యాల శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్‌ఖాన్

మందులు అందజేస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

హసన్‌పర్తి, డిసెంబర్ 21 : ప్రజలు ఆయుర్వేద వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా సూచించారు. గ్రేటర్ వరంగల్ రెండో డివిజన్ పరిధిలోని గుండ్లసింగారంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేద వైద్యం ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ సంఘం అధికారి మధురిమ, సూపరింటెండెంట్ మైదం రాజు, డాక్టర్ జగన్మోహనాచారి, కార్పొరేటర్ రవీ నాయక్, దామోదర్, వేణు, యుగేంధర్ పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష చేస్తున్న అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్

23న ప్రీక్రిస్మస్ వేడుకలు

● ఏర్పాట్లు పక్కాగా చేయాలి ● అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్

వరంగల్, డిసెంబర్ 21: ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రేటర్ అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ తెలిపారు. తూర్పు నియోజవర్గంలో ప్రీ క్రిస్మస్ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో పాస్టర్లతో సమావేశం నిర్వహించారు. ప్రీ క్రిస్మస్ వేడుకల నోడల్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వెయ్యి మంది పేద క్రిష్టియన్లకు బహుమతులు అందజేయాలని నిర్ణయించినప్పటికీ మంత్రి కొండా సురేఖ ఆదేశాలతో మరో రెండు వేల మందికి అందజేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్‌రావు, సూపరింటెండెంట్ హబీబ్, నాయకులు నవీన్‌రాజ్, అయూబ్ పాల్గొన్నారు.

పోస్టల్ ఖాతాల ఏర్పాటుకు ప్రత్యేక కౌంటర్లు

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 21: వరంగల్ డివిజన్ పరిధిలోని పోస్టల్ ఖాతాదారుల కోసం తపాలా శాఖ అధికారులు శుక్రవారం నుంచి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కే స్వామి వెంకటలక్ష్మీనరసింహారావు గురువారం తెలిపారు. ప్రభుత్వం అందించే అన్ని రకాల పథకాల అవసరాలతోపాటు ఆన్‌లైన్ సేవలు, ఏటీఎం సర్వీసు సైతం వినియోగించుకునేలా రూ. 500 మినిమం బ్యాలెన్స్‌తో పోస్టల్ ఖాతా తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ ఖాతాను గ్యాస్ సబ్సిడీతోపాటు ఆసరా పింఛన్లు పొందడానికి, రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న అన్ని పథకాల కోసం వినియోగించుకోవచ్చునని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించాలి: మేయర్ సుధారాణి

బల్దియా ప్రజారోగ్య విభాగం అధికారులతో సమీక్షిస్తున్న మేయర్

వరంగల్, డిసెంబర్ 21 : గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఇంటి నుంచి క్రమం తప్పకుండా చెత్త సేకరించాలని మేయర్ గుండు సుధారాణి ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. గురువారం కార్పొరేషన్‌లో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆటోలు చెత్త సేకరణ కోసం ప్రతి రోజూ ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై చెత్త పడకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. దోమలు, లార్వాలు వ్యాప్తి చెందకుండా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని చెప్పారు. సమావేశంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు మాదాసి సాంబయ్య, భాస్కర్, నరేందర్ పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

క్రీస్తు బోధనలు అనుసరణీయమని మేయర్ అన్నారు. కార్పొరేషన్ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, మేయర్ పాల్గొని కేక్ కట్ చేశారు. నాలుగో తరగతి ఉద్యోగులకు కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, జేఏసీ అధ్యక్షుడు గౌరీశంకర్, కార్యవర్గ సభ్యులు రాజారపు భాస్కర్, సర్దార్ రాజ్, బీ రమేశ్, శ్రీను, సురేశ్, సునీల్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న అరూరి రమేశ్

బాధితులకు 'అరూరి' పరామర్శ

వర్ధన్నపేట, డిసెంబర్ 21: మండల కేంద్రానికి చెందిన చిట్టి మల్ల నర్సింహాచారి, 11వ వార్డుకు చెందిన గబ్బెట రామలక్ష్మి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేశ్ మృతుడి పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ, వైస్ చైర్మన్ ఏలేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు రాజమణి, రామకృష్ణ, నాయకులు సారంగపాణి, పూజారి రఘు తదితరులు ఉన్నారు.

తల్లి చెంతకు యువతిని చేర్చిన సఖీ సిబ్బంది

హనుమకొండ, డిసెంబర్ 21 : హనుమకొండలో ఒంటరిగా తచ్చాడుతున్న యువతిని చేరదీసి సఖీ సెంటర్ నిర్వాహకులు తల్లి చెంతకు చేర్చారు. సఖీ వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ హైమావతి కథనం ప్రకారం.. సోమవారం రాత్రి హైమావతికి ఓ వ్యక్తి ఫోన్ చేసి నయీంనగర్ లక్ష్మీనర్సింహా దవాఖాన వద్ద ఓ యువతి ఒంటరిగా ఉందని సమాచారం ఇచ్చాడు. హనుమకొండ పోలీసుల సహాయంతో యువతిని సెంటర్‌కి తీసుకొచ్చి షెల్టర్, భోజన సదుపాయం కల్పించారు. మరుసటి రోజు కౌన్సెలింగ్ ఇవ్వగా, తనకు ఇష్టం లేని వివాహం చేశారని, దీంతో తాను ఇంటి నుంచి బయటకు వచ్చి కొద్దిరోజులు ఘట్‌కేసర్‌లోని చిన్నమ్మ ఇంట్లో ఉన్నట్లు చెప్పింది. హనుమకొండలోని తన స్నేహితురాలు రమ్మనడంతో ఇక్కడకు వచ్చానని, తీరా తను ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఎటు వెళ్లాలో తెలియక హాస్పిటల్ దగ్గర ఉన్నట్లు చెప్పింది. కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకుని మహబూబాబాద్ జిల్లా అప్పారాజుపల్లిలో ఉంటున్న ఆమె తల్లికి ఫోన్ చేసి రప్పించారు. ఇద్దరికి కౌన్సెలింగ్ ఇచ్చి ఆధారాలు పరిశీలించి ఆ యువతిని తల్లికి అప్పగించామని హైమావతి వెల్లడించారు.

'పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయండి'

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 21 : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జనవరి 12న ఢిల్లీలో జరుగనున్న పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులతో కలిసి ముట్టడిని విజయవంతం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, సభ్యులు జస్వంత్, కార్తీక్, పవన్, చరణ్, సందీప్, రాజ్‌కుమార్, ప్రవళిక, అనూష, మానస, వైష్ణవి పాల్గొన్నారు.

బాలికల రక్షణ అందరి బాధ్యత

శాయంపేట, డిసెంబర్ 21 : బాలికలను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పరకాల ఐసీడీఎస్ సీడీపీవో భాగ్యలక్ష్మి అన్నారు. శాయంపేట జడ్పీహెచ్ఎస్‌లో గురువారం బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై వివరించారు.

చలి తీవ్రతను తట్టుకోలేక ముగ్గురి మృతి

మడికొండ, డిసెంబర్ 21: మడికొండలో చలి తీవ్రతకు ముగ్గురు వృద్ధులు మృతి చెందారు. కొద్దిరోజులుగా చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో మడికొండలోని మెట్టు రామన్నకాలనీకి చెందిన వస్కుల వెంకటయ్య(80), అంబేద్కర్ వీధికి చెందిన జిట్ట ఎల్లమ్మ(82), ఎరుకలవాడకు చెందిన మానుపాటి ఎల్లాస్వామి బుధవారం రాత్రి మృతి చెందారు. మాజీ కార్పొరేటర్ తొట్ల రాజూయాదవ్ మృతులకు పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.

డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి

రాజు మృతదేహం

చిల్పూరు, డిసెంబర్ 21: మండలంలోని కరుణాపురంలో జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం డీసీఎం వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. ధర్మసాగర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన దేవర రాజు(50) కరుణాపురం చౌరస్తాలో స్కూటీపై వస్తుండగా హనుమకొండ నుంచి హైదరాబాద్ వెళ్తున్న డీసీఎం వాహనం ఢీకొట్టింది. దీంతో రాజు అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనా స్థలాన్ని చిల్పూరు ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ సందర్శించి, మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మాట్లాడుతున్న యూనియన్ ప్రధాన కార్యదర్శి ఖానీం

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 21: బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఉమ్మడి వరంగల్ బీడీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానీం డిమాండ్ చేశారు. గురువారం గిర్మాజీపేటలో గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మిక వ్యవస్థ మూత పడేలా జీఎస్టీని పెంచడంతో పాటు కార్మిక చట్టాలను రద్దు చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు షేక్ షెహజాదీ, కోశాధికారి షేక్ బహదూర్ రహమాన్, గోనె శ్రీహరి, రాష్ట్ర నాయకులు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపు జాతరపై ఎమ్మెల్యే సమీక్ష

ఆత్మకూరు, డిసెంబర్ 21 : మినీ మేడారం అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరపై ఈ నెల 23వ తేదీన అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఆర్ఐ రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దామెర, డిసెంబర్ 21 : మండలంలోని ఓగులాపురం గ్రామానికి చెందిన సిలివేరు కిషన్(50) ఈ నెల 15వ తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఎస్సై కొంక అశోక్ కథనం ప్రకారం.. కిషన్ బైక్‌పై ఊరుగొండ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా పవర్‌గ్రిడ్ ప్రాంతంలో కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ కిషన్ నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుమారుడు వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎన్నికైన టీఎన్జీవోస్ తాలుకా బాధ్యులు

టీఎన్జీవోస్ తాలుకా కమిటీ ఎన్నిక

వర్ధన్నపేట, డిసెంబర్ 21: టీఎన్జీవోస్ వర్ధన్నపేట తాలుకా కమిటీని గురువారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా దేవేందర్, కార్యదర్శిగా రవికుమార్, కోశాధికారిగా విజేందర్, ఉపాధ్యక్షులుగా మధ్యాస్‌రెడ్డి, అమరావతి, చక్రబహుదూర్, మహేందర్, శరత్, సంయుక్త కార్యదర్శులుగా సుమన్‌జిత్రా, అనిల్, లిఖిత, శ్రీనివాస్, ప్రచారకార్యదర్శులుగా హుస్సేన్, సాయిరామ్, కార్యవర్గ సభ్యులుగా సలావుద్దీన్, ఐలయ్య, లక్ష్మయ్య, సుమన్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుజ్జుల రామ్‌కిషన్, కార్యదర్శి గాదె వేణుగోపాల్, పాలకుర్తి సదానంద, గద్దల రాజు, పోలసాని దుర్గారావు, శంకేసి రాజేశ్, అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు

ఖిలా వరంగల్, డిసెంబర్ 21: వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు రూ.1500, బాలురకు రూ.1000, అలాగే 9, 10వ తరగతి బాలబాలికలకు రూ.3 వేలు స్కాలర్‌షిప్ ఉంటుందని తెలిపారు. తెలంగాణ ఈపాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తులు

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, దివ్యాంగులు, మైనారిటీ విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేలా ప్రిన్సిపాళ్లు చూడాలని నోడల్ అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. దరఖాస్తులను 31లోగా స్వీకరిస్తామని తెలిపారు.

ఏసు చూపిన మార్గంలో నడవాలి: దాస్యం

క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

కాజీపేట, డిసెంబర్ 21 : క్రైస్తవులు ఏసు చూపిన మార్గంలో నడవాలని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట పట్టణం బాపూజీనగర్‌లోని సిద్ధు టెంట్‌హౌస్ వద్ద బీఆర్ఎస్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరయ్యారు. పాస్టర్లు జాషువా, మార్కులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దాస్యం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేశ్, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనుకరాజు పాల్గొన్నారు.

బీఎల్వోలకు సన్మానం

నడికూడ: అసెంబ్లీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించిన 31 మంది బూత్ లెవల్ అధికారులను తహసీల్దార్ నాగరాజు గురువారం సత్కరించారు. కార్యక్రమంలో డీటీ సత్యనారాయణ, ఆర్ఐ హేమానాయక్, సీనియర్ సహాయకుడు శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ మహేశ్, రాజు, రాణి, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని సిద్ధార్థలో పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం నిర్వహించారు. హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీచర్లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు శాంతిమార్గంలో పయనించాలన్నారు. బాలరాజు, ఆరులయ్య, విష్ణు, నవీన్, శైలజ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన హింగె శ్రవణ్, తండ్రి: హింగె నర్సింగరావు, నివాసం: ఇ.నెం. 3-104, తీగరాజుపల్లి, వరంగల్ వారికి సంబంధించిన లింకు ఒరిజినల్ దస్తావేజు నెం. 3525/2015, తేది. 10-04-2015 జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (ఫోర్ట్) ఇట్టి దస్తావేజు తేది. 12-12-2023 రోజున వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మమైదాన్‌కు ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినవి. ఆట్టి దస్తావేజు పోయిన వెంటనే ఇంతెజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనైనది. దస్తావేజు దొరకడం లేదని ధృవీకరించిన పత్రము తేది. 18-12-2023న జారీ చేయనైనది.

నా మనవి ఏమనగా పైన పేర్కొన్న దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల క్రింద పేర్కొన్న చిరునామాకు ప్రకటన వెలువడిన తేది నుండి (7) ఏడు రోజులలో అందించగలరు. ఒక వేళ ఎవరైనా అట్టి దస్తావేజుపై లావాదేవీలు జరిపిన చెల్లనేరవు. మరియు అట్టి లావాదేవీలు జరిపిన వారిపై చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును. మరియు వారే బాధ్యులు కాగలరు.

తేది : 21-12-2023
సం/- **కుక్కడపు శ్రీనాథ్** న్యాయవాది,
ఇ.నెం. 8-9-131, J.P.N. రోడ్, వరంగల్.
సెల్: 9849494404

ముస్తాబైన ఫాతిమా కేథడ్రల్ చర్చి

ఫాతిమా కేథడ్రల్ చర్చి ముస్తాబు

న్యూశాయంపేట, డిసెంబర్ 21 : నగరంలోని ఫాతిమా కేథడ్రల్ చర్చి ముస్తాబైంది. క్రిస్మస్ వేడుకల కోసం కమిటీ సభ్యులు విద్యుద్దీపాలతో సుందరంగా అలకరించారు.

వినూత్నంగా ఆలోచించాలి

పరకాల, డిసెంబర్ 21: విద్యార్థులు వినూత్నంగా ఆలోచిస్తేనే జీవితంలో రాణిస్తారని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. కళాశాలలో సృజన్ టెక్‌ఫెస్ట్ నిర్వహించారు. పరకాల పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు వెంగాల జ్యోత్స్న, ముస్క త్రివేణి, శివసాయి, హర్షవర్ధన్, శైలజ, మంద యశ్వంత్ రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల హెచ్‌వోడీలు శ్రీనివాస్, ఎ.వేణు, నరేశ్ పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులతో మహిళ ఆత్మహత్య

కాజీపేట, డిసెంబర్ 21 : అదనపు కట్నం తేవాలని భర్త ఇంటి నుంచి వెళ్లగొట్టడంతో మానసికంగా కుంగిపోయిన ఓ మహిళ గురువారం ఆత్మహత్య చేసుకున్నది.